# ఎన్ని కుట్రలు పన్నినా బీఆర్ఎస్‌దే విజయం



నల్లగొండ 48వ వార్డు ప్రచారంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి పక్కన బీఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి చాడ కిషన్‌రెడ్డి, కౌన్సిలర్ యాయ కవిత

- ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి
- పార్టీ రాష్ట్ర కార్యదర్శి చాడ కిషన్‌రెడ్డితో కలిసి నల్లగొండలో ప్రచారం

నల్లగొండ, అక్టోబర్ 30: ఎన్నికల్లో ఎవరూ ఎన్ని కుట్రలు పన్నినా బీఆర్ఎస్‌దే విజయమని నల్లగొండ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ అభ్యర్థి కంచర్ల భూపా ల్ రెడ్డి అన్నారు. నల్లగొండ పట్టణంలోని 11,38,48 వార్డుల్లో బీఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి చాడ కిషన్ రెడ్డితో కలిసి సోమవారం ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కారు గుర్తుకు ఓటు వేసి బీఆర్ఎస్‌కు మరోసారి అధికారం ఇవ్వాలని కోరారు. నాయకులు లేకు న్నా ప్రజలే నా నమ్మకం..నా ధైర్యమని ఎవరెన్ని కుట్రలు చేసినా ఈ నల్లగొండను అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తానని అన్నారు. ప్రస్తుతం నల్లగొండలో జరుగుతున్న అభివృద్ధి ఆరంభం మాత్రమే అని ఇంకా చాలా ముందే ఉందని అన్నారు.

కాం గ్రెస్ అధికారంలో ఉన్నప్పుడు ప్రజలు గుక్కెడు మంచినీళ్లకు కూడా అరిగోస పడ్డట్లు తెలిపారు. అలాంటి పరిస్థితి నుంచి సీఎం కేసీఆర్ ఈ రా ష్ట్రాన్ని బయటకు తీసుకొచ్చి మిషన్ భగీరథ ద్వారా ఇంటింటికీ తాగునీరు ఇస్తున్నట్లు తెలిపారు. ఆరు గ్యారెంటీలు అంటూ కాంగ్రెస్ ప్రజల ముందుకు వచ్చి మరోసారి మోసం ప్రయత్నం చేస్తుందని దీన్ని ప్రజలు గమనించి వారికి బుద్ధి చెప్పాలని అన్నారు.

### బీఆర్ఎస్‌తోనే నల్లగొండ అభివృద్ధి : చాడ కిషన్ రెడ్డి

నల్లగొండ అభివృద్ధి బీఆర్ఎస్‌తోనే సాధ్యమవుతుందని ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శి చాడ కిషన్ రెడ్డి అన్నారు. పార్టీ మ్యానిఫెస్టో పెట్టినట్లుగా ఈ సారి అధికారంలోకి రాగానే మార్చి నుంచి ఆసరా పింఛన్‌తో పాటు తెల్ల కార్డు కలిగిన వారికి ఉచిత బీమా అమలు చేయనున్నట్లు తెలిపారు.

### కిక్కిరిసిన వీధులు

బీఆర్ఎస్ అభ్యర్థి కంచర్ల భూపాల్ రెడ్డి సోమవారం వార్డుల్లో చాడ కిషన్‌రెడ్డితో కలిసి ప్రచారం చేయగా వీధులన్నీ కిక్కిరిశాయి. మహిళలు మంగళహారతులతో స్వాగతం పలికి నుదుట తిలకం దిద్ది కంచర్లకు మద్దతు పలకగా యువత పటాకులు కాల్చారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ మందడి సైదిరెడ్డి, కౌన్సిలర్ యామ కవితా దయాకర్, వట్టిపల్లి శ్రీను, గుర్రం ధనలక్ష్మి, బీఆర్ఎస్ పట్టణాధ్యక్షుడు బోనగిరి దేవేందర్, కొండూరు సత్యనారాయణ, దండెంపల్లి సత్తయ్య, కంకణాల వెంకట్ రెడ్డి, కాసం శేఖర్, చైతన్య పాల్గొన్నారు.

# జిల్లా కోర్టులో భవన నిర్మాణాలు త్వరగా పూర్తి చేయాలి

- జిల్లా కోర్టు ప్రధాన న్యాయమూర్తి నాగరాజు, కలెక్టర్ ఆర్ వీ కర్ణన్



జిల్లా కోర్టు ప్రధాన న్యాయమూర్తి నాగరాజుతో కలిసి సమీక్ష చేస్తున్న కలెక్టర్ కర్ణన్

రామగిరి, అక్టోబర్ 30 : జిల్లా కోర్టులో కొత్త నిర్మిస్తున్న కోర్టు హాళ్లు, ఇతర భవనాల నిర్మాణంపై సోమవారం జిల్లా ప్రధాన న్యాయమూర్తి నాగరాజు, కలెక్టర్ ఆర్.వీ.కర్ణన్ సమీక్ష నిర్వహించారు. అనంతరం భవనాల నిర్మాణ ఏర్పాట్లు, అసంపూర్తి ప నులను పరిశీలించి పలు సూచనలు చేశారు. పెండింగ్ పనులు సత్వరం పూర్తి చేయాలన్నారు. కోర్టు హాల్స్‌లో క్యాబిన్స్ ఏర్పాటు చేయాలన్నారు. అలాగే సీసీ రోడ్లు, డూమ్, సోలార్ ప్యానల్స్ పనులు వెంటనే ప్రారంభించాలన్నారు. కార్యక్రమంలో ఆర్ అండ్ బీ ఈఈ నరేందర్, డీఈ బేగ్, ఏఈ శృతి, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి దీప్తి, జైల్ సూపరింటెండెంట్ దేవ్లా, అధికారులు పాల్గొన్నారు.

# అంధుల కొత్త చట్టాలను అమలు చేయించాలి

- రాష్ట్రపతి ద్రౌపది ముర్ముకు చొక్కారావు వినతి



రాష్ట్రపతి ద్రౌపది ముర్మును కలిసిన చొక్కారావు, సభ్యులు

నల్లగొండ రూరల్, అక్టోబర్ 30: అంధులకు తీసుకొచ్చిన కొత్త చట్టాలను కేంద్ర ప్రభుత్వం సక్రమంగా అమలు చేయడం లేదని, అంధుల సమస్యలు వారి అర్థమవుతాయి కాబట్టి వారికే కమిషనర్ పదవులు ఇచ్చేలా చర్యలు తీసుకోవాలని అఖిల భారత అంధుల సంఘాల సమాఖ్య (ఏఐసీబీ) ఉపాధ్యక్షుడు ,డ్వాబ్ ప్రధాన కార్యదర్శి పొనుగోటి చొక్కారావు సోమవారం ఢిల్లీలో రాష్ట్రపతి ద్రౌపది ముర్మూను కోరారు. ఈ సందర్భంగా రాష్ట్రపతి తమ సమస్యలు స్వీకరించిన రాష్ట్రపతి పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపినట్లు పేర్కొన్నారు. రాష్ట్రపతిని కలిసిన వారిలో ఏఐసీబీ కార్యవర్గ సభ్యులు రాతావత్ స్వామినాయక్, డి.రేణుక, శ్వేత, నాగరాజు బృందం ఉన్నారు.



ఖిల్లాను సందర్శించిన కేంద్ర, రాష్ట్ర పురావస్తు శాఖ అధికారులు

## భువనగిరి ఖిల్లాను సందర్శించిన పురావస్తుశాఖ అధికారులు

భువనగిరి అర్బన్, అక్టోబర్ 30 : కేంద్ర, రాష్ట్ర పురావస్తుశాఖ అధికారులు సోమవారం భువనగిరి ఖిల్లాను సందర్శించారు. ఈ సందర్భంగా ఖిల్లాపై నీటి కొలనులతో పాటు ఖిల్లా కింద సమీపంలోని సంతోషిమాత ఆలయ నిర్మాణ పనులను పరిశీలించారు. ఆలయ నిర్మాణానికి సంబంధించి వివరాలను ఎండోమెంట్‌కు తెలియజేయాలని ఆలయ కమిటీ నిర్వాహకులకు సూచించారు. అనంతరం భువనగిరి మున్సిపాలిటీ టీపీఓ కృష్ణావేణి సర్వేయర్‌తో కలిసి ఖిల్లాకు సంబంధించిన వివరాల గురించి చర్చించారు. ఖిల్లాను సందర్శించిన వారిలో కేంద్ర పర్యటక శాఖ ఏడీ కృపాకర్ రావిపాటి, రాష్ట్ర పర్యాటక శాఖ జనరల్ మేనేజర్ ఉపేందర్‌రెడ్డి, జిల్లా యువజన క్రీడల అధికారి ధనుంజనేయులు, పురావస్తు శాఖ డీడీ నారాయణ, ఏడీలు రాజు, ఓంప్రకాశ్, బుజ్జి, భువనగిరి ఖిల్లా ప్రాజెక్టు అధికారి గంగాధర్, ఎల్అండ్‌టీ బృందం నాయకులు సుమతి, టీపీఓ కృష్ణావేణి, సర్వేయర్ రజినీకాంత్ ఉన్నారు.

### రెండు నెలల్లో పనులు ప్రారంభం!

స్వదేశీ దర్శనం కింద భువనగిరి ఖిల్లాను అభివృద్ధి చేసేందుకు కేంద్ర ప్రభుత్వం 100 కోట్ల నిధులు మంజూరు చేస్తున్నట్లు ప్రకటించింది. ఖిల్లా అభివృద్ధి కోసం ఎల్అండ్‌టీ సంస్థకు డీపీఆర్ రూపకల్పన కోసం బాధ్యతలు అప్పగించిన విషయం తెలిసిందే. ఈ డీపీఆర్ చివరి దశకు చేరుకున్నట్లు సమాచారం. దీంతో రెండు నెలల్లో ఖిల్లా పై భాగంలో పనులు ప్రారంభంకానున్నట్లు సమాచారం.

# 3 నుంచి నామినేషన్ల స్వీకరణకు సర్వం సిద్ధం

- వీడియో కాన్ఫరెన్స్‌లో కలెక్టర్ ఆర్.వీ కర్ణన్



వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న కలెక్టర్ కర్ణన్, ఎస్పీ అపూర్వరావు

రామగిరి, అక్టోబర్ 30 : అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో నవంబర్ 3 నుంచి జిల్లాలో నామినేషన్ల స్వీకరణకు అవసరమైన ఏర్పాట్లు పూర్తి చేశామని కలెక్టర్, ఎన్నికల అధికారి ఆర్‌వీ.కర్ణన్ తెలిపారు. ఢిల్లీ నుంచి కేంద్ర ఎన్నికల సంఘం సీనియర్ డిప్యూటీ ఎలక్షన్ కమిషనర్ నితేష్ వ్యాస్ కలెక్టర్లు, ఎస్పీలతో సోమవారం ఆయన వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా నామినేషన్ల సందర్భంగా పాటించాల్సిన జాగ్రత్తలు, ఇతర అంశాలపై పలు సూచనలు చేశారు. జిల్లాలో ఎన్నికల నిర్వహణకు చేసిన ఏర్పాట్లు ఆయన కేంద్ర ఎన్నికల అధికారులకు వివరించారు. నామినేషన్లలో ఎక్కడ ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూసేలా ఆర్‌ఓలకు ప్రత్యేక శిక్షణ, అవగాహన కల్పించామన్నారు. జిల్లాలో సీ–విజిల్ యాప్ గురించి విస్తృతంగా ప్రచారం చేస్తున్నట్లు తెలిపారు. పెద్ద సంఖ్యలో ప్రజలు సీ –విజిల్ ఉపయోగించుకునేలా చర్యలు తీసుకుంటునామన్నారు.

### ఆర్‌ఓలతో కలెక్టర్ సమీక్ష

అనంతరం కలెక్టర్ జిల్లాలోని ఆర్‌ఓలతో నిర్వహించిన సమీక్షలో మాట్లాడారు. జిల్లాలోని రిటర్నింగ్ అధికారులు ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు తగిన ఏర్పాట్లు చేయాలని కోరారు. నామినేషన్లలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలన్నారు. ఎన్నికల నిర్వహణకై 16 రకాల నోడల్ అధికారులను నియమించినట్లు తెలిపారు. నగదుతోపాటు మద్యం సీజ్‌చేయడంపై దృష్టి ఉంచాలన్నారు. ఓటరు గుర్తింపుకార్డులు, స్లిపులు పంపిణీపై జిల్లా ఎన్నికల అధికారులు పర్యవేక్షణ చేయాలన్నారు.సమావేశంలో ఎస్పీ అపూర్వారావు, స్పెషల్ కలెక్టర్ హరిసింగ్, అదనపు కలెక్టర్ నకిరేకల్ రిటర్నింగ్ అధికారి హేమంత్ కేశవ్‌పాటిల్, అదనపు కలెక్టర్ నాగార్జున సాగర్ రిటర్నింగ్ అధికారి జే.శ్రీనివాస్, ఆర్‌ఓలు, నల్లగొండ, మిర్యాలగూడ, దేవరకొండ, చండూర్(మునుగోడు) ఆర్‌డీఓలు రవి, చెన్నయ్య, శ్రీరాములు, దామోదర్ రావు పాల్గొన్నారు.

## మీడియా సెంటర్ సందర్శన

నల్లగొండ రూరల్, అక్టోబర్ 30 : శాసన సభ ఎన్నికల నేపథ్యంలో కలెక్టరేట్‌లో ఏర్పాటు చేసిన మీడియా సెంటర్, మీడియా సర్టిఫికేషన్ అండ్ మానిటరింగ్ సెల్(ఎం.సీ.ఎం.సీ)ను అదనపు కలెక్టర్ జె.శ్రీనివాస్ సోమవారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అసెంబ్లీ ఎన్నికలకు సంబంధించిన సమాచారాన్ని ఎప్పటికప్పుడు ఈ సెంటర్ ద్వారా మీడియాకు అందించాలని సూచించారు. ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు జిల్లా స్థాయిలో మీడియా సర్టిఫికేషన్ అండ్ మానిటరింగ్ సెల్ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఎంసీఎంసీ సెల్ ద్వారా చెల్లింపు వార్తలను గుర్తించడం ,ప్రచురణ ముందస్తు అనుమతి లేకుండా ప్రకటనలు ప్రసారం చేయడం , సంబంధిత అభ్యర్థి ప్రచార వ్యయంలో వాటిని లెక్కించడం జరుగుతుందన్నారు. సోషల్ మీడియాలో వచ్చే పోస్టులపై ప్రత్యేక నిఘా ఉంచామని ,ఎన్నికల ప్రవర్తన నియమావళి అతిక్రమించిన పోస్టులపై చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో డీపీఆర్‌ఓ పి.శ్రీనివాస్, సీనియర్ శేషా చార్యులు , శిక్షణా నోడల్ అదికారి రాజ్‌కుమార్, సిబ్బంది పాల్గొన్నారు.

## 'పర్యావరణ పరిరక్షణకు ప్రజలను చైతన్యం చేయాలి '



మొక్కలు నాటుతున్న అధ్యాపకులు, విద్యార్థులు

రామగిరి, అక్టోబర్ 30: పర్యావరణ పరిరక్షణకు విద్యార్థులు ప్రజలను చైతన్యం చేసి విరివిరిగా మొక్కలు నాటేలా చూడాలని డీవీఎం విద్యా శిక్షణ కళాశాలల(బీఈడీ, ఎంఈడీ) కళాశాలల ప్రిన్సిపాళ్లు పి.గంగాధర్ రావు, బి.నారాయణరెడ్డి, వైస్ ప్రిన్సిపాల్ బొడ్డుపల్లి రామకృష్ణ సూచించారు. నేషనల్ కౌన్సిల్ ఆఫ్ టీచర్ ఎడ్యుకేషన్(ఎన్‌సీటీఈ) ఉత్తర్వుల మేరకు కళాశాలలో స్వచ్ఛభారత్ నిర్వహించడంతోపాటు మొక్కలు నాటారు. అనంతరం మాట్లాడుతూ ఉపాధ్యాయ శిక్షణ విద్యార్థులంతా ఎన్‌సీటీఈ ఆదేశాల మేరకు స్వచ్ఛ హిసేవలో భాగంగా మొక్కలు నాటి వాటిని సంరక్షణ చేయాలన్నారు. కార్యక్రమంలో కళాశాల సూపరింటెండెంట్ చొల్లేటి శ్రీధర్, అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## మద్యం పట్టివేత

నల్లగొండ, అక్టోబర్ 30 : నార్కట్ పల్లి మండలం అమ్మన బోలులో అక్రమంగా తరలిస్తున్న మద్యాన్ని ఎక్సైజ్ అండ్ ఎన్‌ఫోర్స్ మెంట్ సీఐ ఆధ్వర్యంలో సోమవారం సీజ్ చేశారు. సీఐ రాకేశ్ జిల్లా కేంద్రంలోని పాత జడ్పీ కార్యాలయంలో సోమవారం ఏర్పాటు చేసిన సమావేశంలో వివరాలు వెల్లడించారు. అమ్మనబోలుకు చెందిన ముగ్గురు వ్యక్తులు నాలుగు కాటన్ల బీర్లు, 18ఫుల్ బాటిళ్లను అక్రమంగా తరలిస్తుండగా పట్టుకొని సీజ్ చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో ఎస్ఐ రాఘవేంద్ర, శ్రీనయ్య, రమేశ్ పాల్గొన్నారు.



స్వాధీనం చేసుకున్న మద్యంతో పోలీసులు


**IN THE COURT OF THE HON'BLE II ADDL. JUNIOR CIVIL JUDGE MEDCHAL MALKAJGIRI DISTRICT AT: KUSHAIGUDA**

**O.S. NO. 229 OF 2022**

**BETWEEN:-**

**M/s. Mani Powers, Rep. by its Proprietor Ch. Ramalinga Reddy ...Plaintiff**

**AND**

**M/s. Sri Srinivasa Electrical Works, ...Defendant**

To
M/s. Sri Srinivasa Electrical Works, Having business place at 6-3-121/B25, Gandhi Nagar, Ramgiri, Nalgonda District. Rep. by its Proprietor, Srinivasulu Gopagani.

Please take notice that the Plaintiff filed the above suit against the Defendant for recovery of Rs. 16,46,618/- along with interest and the above said Suit is posted for your appearance on **08-11-2023** at 10:30 A.M., before the above said Honble Court, either in person or through counsel otherwise the matter will be decided on merits.

// BY THE ORDER OF COURT //
**Sd/- POLICE VENKAT REDDY**
ADVOCATE COUNSEL FOR PLAINTIFF
Mobile: 98499 23407